# సమరయుల మధ్య నివసించడం

# (4:16-18)

బావి యొద్ద యేసు సమరయ స్త్రీతో మాట్లాడుతుండగా, ఒక కీలకమైన పాయింటు వద్ద, తన భర్తను తోడుకొని రమ్మని ఆయన ఆమెనడిగాడు. నాకు భర్తలేదని ఆమె జవాబిచ్చినప్పుడు, “యేసు ఆమెతో – నాకు పెనిమిటి లేదని నీవు చెప్పిన మాటసరియే; నీకు అయిదుగురు పెనిమిట్లుండిరి, ఇప్పుడు ఉన్నవాడు నీ పెనిమిటి కాదు; సత్యమే చెప్పితివనెను” (4:17, 18). విడిపోయిన వివాహాలు, కూలిపోయిన వాగ్దానాలు తన గతాన్ని ఆవరించాయి, తన భవిష్యత్తును పాడుచేశాయి.[1] అయితే ఒక వాస్తవం నిశ్చయం: ఏమంటే ఆమె జీవితం స్వాధీనం తప్పింది.

సుకారు అను ఆ గ్రామ వాసులకు ఈ స్త్రీ ఉదాహరణ యెంతుందో లేదో కేవలం మనం ఊహించడం మాత్రమే చేయగలం. ఆమె పరిస్థితి, వారి మధ్య విపరీతంగా కన్పిస్తుందా లేక సరాసరి పౌరుల స్థితిని చూపుతుందా? దాన్ని మనం ఎన్నడూ తెలిసికోలేక పోవచ్చు. ఏదియెలాగున్నా, సమరయ స్త్రీ యొక్క అనుభవాలు సహజమైయున్న నేటి సమాజంలో వాటిలో గుప్తమైయున్న విషయాలను ఆలోచించుదాం. ప్రస్తుతపు పరిస్థితులలో నూటికి 50 శాతం వివాహాలు విడాకులతో అంతమౌతాయి. బహు భార్యత్వం అమెరికాలో చట్ట విరుద్ధమైనా, “బహు భార్యత్వపు” కార్య కలాపాలు, అంటే ఒకరి తరువాత ఒకరిని మార్చడం జరుగుతునే ఉంది. అంతకంటె కలత చెందించే పరిస్థితి ఏమంటే, మనం నివసించే సమాజంవలెనే సంఘం కూడా మారనారంభించింది. ఈ కారణాన్ని బట్టి, “సమరయుల మధ్య నివసించిన” ప్రజలవలెనే మనమును సమరయలోని బావి వద్ద నిలిచియుండి లేఖనంలోనున్న సందేశాన్ని మనకొరకు వెదుకుదాం.

మన దినాల్లో “సమరయుల మధ్య” విజయవంతంగా జీవించాలంటే, మనకు కొంత నిరాక్షేపమైన సందేశం కావాలి. ఇది నేటి మన ప్రయాణం యొక్క గమ్యం కాదు, అయితే అది అత్యవసరమైన మొదటి విడిదియై ఉంటుంది.

## రెండంతలైన సమర్పణ

తమ వివాహ బంధంనుండి విడిపోవడానికి ఆలోచన చేస్తున్న జంటతో నేను కొన్ని సార్లు మాట్లాడేటప్పుడు, “ఈ బాంధవ్యంలో మేము దుఃఖంతో ఉన్నాం, యిది లేకుంటే మేము బహుగా ఆనందిస్తాము అని వారు చెప్పడం నేను వింటాను. ఇంత పని చేయవలసిన మేము ఎందుకు నిలిచియుండాలి? అయినా ఈ రోజుల్లో ఎవరు యిలా ఇబ్బందులు పడుతూ ఉంటారు?” అని వారు అడుగుతారు. లోకంలో ఎంతగా ఎదురు

చూడబడుతుందో అంతకంటే క్రైస్తవుల మధ్య ఎక్కువగా ఎదురు చూడబడడం లేదని ఈ మాటలలో గుప్తమైయుంది. ఈలాటి ఉద్దేశం దయ్యపు అబద్ధమైయుంది. ఎందుకంటె – లోకానికి అధిక ప్రయాణాల్లో క్రైస్తవ జీవితం ఉండాలని లేఖనాలు ఉద్ఘాటిస్తున్నాయి.

విశ్వాసుల కొరకు ఉద్దేశింపబడిన దేవుని ప్రమాణాలను గూర్చి పౌలు యిలా ప్రకటించాడు,

> జారులతో సాంగత్యము చేయవద్దని నా పత్రికలో మీకు వ్రాసియుంటిని, అయితే ఈ లోకపు జారులతోనైనను, లోభులతోనైనను, దోచుకొనువారితోనైనను, విగ్రహారాధకులతోనైనను, ఏమాత్రమును సాంగత్యము చేయవద్దని కాదు; ఆలాగైతే మీరు లోకములో నుండి వెళ్లిపోవలసివచ్చును గదా? ఇప్పుడైతే, సహోదరుడనబడిన వాడెవడైనను జారుడుగాని లోభిగాని విగ్రహారాధకుడుగాని తిట్టుబోతుగాని త్రాగుబోతుగాని దోచుకొనువాడు గాని అయియున్నయెడల, అట్టివానితో సాంగత్యము చేయకూడదు భుజింపనుకూడదని మీకు వ్రాయుచున్నాను. వెలుపలివారికి తీర్పు తీర్చుట నాకేల? వెలుపలివారికి దేవుడే తీర్పు తీర్చునుగాని మీరు లోపటివారికి తీర్పు తీర్చువారు గనుక **ఆ దుర్మార్గుని మీలోనుండి వెలివేయుడి** (1 కొరింథీ. 5:9–13; ఒత్తి పలకడం నాది).

"రెండు రకాలైన ప్రమాణాలు" ఉన్నట్టు ఈ లేఖన భాగంలో విదితమైయుంది. క్రైస్తవులు అవినీతిపరులైన క్రైస్తవులతో జతకూడి ఉండకూడదు. అయితే అవినీతిపరులైన క్రైస్తవేతరులతో కలిసియుండ అనుమతించబడ్డారు. ఎందువలన? ఎందుకంటె క్రైస్తవుల నుండి ఎక్కువగా ఎదురు చూడబడింది. "ప్రతివాడు అలాగే చేస్తున్నాడు" అని క్రైస్తవుడు తన నడతను సమర్థించుకో జూచినప్పుడు, "అవును, గాని మనము క్రైస్తవులమై ఉన్నందున దేవుడు మనయొద్దనుండి అధికంగా కోరుతున్నాడని మనం ప్రత్యుత్తరమియ్యాలి."

పౌలు రోమీయులకు వ్రాసినప్పుడు, తన తొలి 11 అధ్యాయాలను సిద్ధాంత సంబంధమైన ఉపదేశానికి కేటాయించాడు. అటుపిమ్మట ప్రవర్తనకు సంబంధించిన విషయాలను చర్చించుతూ అతడు ఈ మాటలను వినియోగించాడు:

> కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది. మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి (రోమా 12:1, 2).

"లోకము నిన్ను తన ఆకారంలోనికి ఒత్తనీయకుము" అని జె. బి. ఫిలిప్స్ అనే పేరుగాంచిన తర్జుమా అన్నది. లోకం ఒక మార్గంలో ఉంటే, క్రైస్తవులు వేరొకదానిలో ఉంటారు. లోకమునకు అంగీకారంగా ఉండడం కాదు, దైవభక్తి మన జీవిత విధానమై ఉండాలి.

"శరీర కార్యములు," "ఆత్మ ఫలము"నకుగల తారతమ్యాన్ని గూర్చి పౌలు వ్రాసినప్పుడు లోక మార్గము, క్రైస్తవ మార్గానికి వ్యత్యాసాన్ని అతడు కనుపరచాడు:

> శరీర కార్యములు స్పష్టమైయున్నవి; అవేవనగా, జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి. వీటినిగూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను. అయితే ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము. ఇట్టివాటికి విరోధమైన నియమమేదియు లేదు (గలతీ. 5:19-23).

లోక సంబంధి జీవించే విధానానికి, దేవుని బిడ్డ జీవించే విధానానికి మధ్యగల వ్యత్యాసము సంపూర్ణమైనది. వారు పూర్తిగా రెండు వేరైన మార్గాలలో పయనిస్తూ ఉంటారు. మనం వ్యత్యాసమైనవారమని మన నాగరికతకు ప్రక్కనున్నవారమనేది మనలను ఆశ్చర్యపరచకూడదు. మనచుట్టునున్నవారివలెనే మనం కూడా ఉన్నందుకు ఆశ్చర్యపడి దాని విషయంలో అక్కరగలవారమై ఉండాలి! "శరీర కార్యములు," "ఆత్మ ఫలము" అనేది వివాహానికి ఎంతగా వర్తిస్తుందో గమనించావా? అందును బట్టి, వివాహానికి క్రైస్తవుల యొక్క మార్గము, వివాహానికి క్రైస్తవేతరుల మార్గానికి సంబంధం లేదని ఎదురు చూస్తాం.

## జీవిత కాలపు సమర్పణ

విడాకుల విషయంలో దేవుని యొక్క అసహ్యతను గూర్చి మలాకీ యిలా వ్రాశాదు: "భార్యను పరిత్యజించుట నాకు అసహ్యమైన క్రియయని ఇశ్రాయేలీయుల దేవుడగు యెహోవా సెలవిచ్చుచున్నాడు. మరియు ఒకడు తన వస్త్రములను బలాత్కారముతో నింపుట నా కసహ్యమని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు; కాబట్టి మీ మనస్సులను కాచుకొనుడి, విశ్వాసఘాతకులు కాకుడి" (మలాకీ 2:16). ఈ వచనాన్ని తప్పుగా చదువకుండ జాగ్రత్తపడుడి. విసర్జింపబడినవారిని దేవుడు అసహ్యించుకుంటాడని అది చెప్పలేదు. విసర్జించడాన్ని దేవుడు అసహ్యించుకుంటాడని అది చెప్పింది! విసర్జించడం అంటే, దేవుని దృష్టిలో నిబంధనను అతిక్రమించడమే. అది చేసిన ఒప్పందాన్ని వదలుకొనడం. దానికి తోడు, ఇంతకు దేవుడు జతపరచిన దానిని తుంచివేయడమై ఉంది. "దేవుడు జతపరచిన వారిని మనుష్యుడు వేరుపరచ కూడదు" అని ప్రభువైన యేసు సూచించాడు (మార్కు 10:9). కాలారంభంనుండి దేవుని ఏర్పాటు ఒక పురుషునికి ఒక స్త్రీకి – జీవితాంతంవరకు. అది సులభం కాదని ఆయన ఎరుగు, అది అరుదుగా లోక విధానమైయుంది. అయితే అది అతి శ్రేష్ఠమైనదన్న విషయం ఆయనకు తెలుసు. తత్ ఫలితంగా తన ప్రజలు హెచ్చయిన ప్రమాణాల ప్రకారం జీవించవలసిందిగా ఆయన కోరుతున్నాడు.

మొదటి శతాబ్దపు కొరింథీ యొక్క అవినీతి సెట్టింగులో యిదే ప్రమాణాన్ని పౌలు ప్రకటించాడు (1 కొరింథీ. 7:10-16). తమ జతలోనివారు క్రైస్తవులు కాకపోయినా వివాహమందు నిలిచియుండుమని పౌలు క్రైస్తవులకు పిలుపునిచ్చాడు. అలాటి

బాంధవ్యాలు నిజంగా కష్టమైనవే. విగ్రహారాధకులైన వారి భార్యలు లేక భర్తనుండి వేరుకావడం మంచిదని క్రైస్తవులు తలంచుతూ ఉండవచ్చు. శోధన కాలంలో సయితం, క్రైస్తవులు తమ వివాహ బంధాల్లో తాము చేసికొన్న నిబంధనలో నిలిచియుండాలని పౌలు నిర్బంధించాడు. తన పిల్లలు బహు ఉన్నతమైన ప్రమాణాల్లో ఉండాలని దేవుడు కోరుతున్నాడు. లోకం ఏమి చేసినా సరే, తమ వివాహపు వాగ్దానాలకు నమ్మకంగా ఉండాలని దేవుడు తన పిల్లలను కోరుతున్నాడు.

## సమాజికపు సమర్పణ

డెన్మార్కుకు చెందిన సొరెన్ కియెర్కె గార్డ్ అనే తాత్వికుడు యిలా వ్రాశాడు: "క్రైస్తవ దేశంలో సమాచారము లేమి లేదు; వేరే యింకొకటి లోపించింది, మరియు అది ఒక మనిషి మరియొకనితో నేరుగా అందించే సమాచారం కాదు."[2] సమరయుల మధ్య నివసించడంతో సరితూగడానికి సరియైన సమాచారం పొందడం ఆరంభమైయుండగా, "ఇంకా యేదో ఒకటి లోపించుతుంది." విడిపోతామనే ఎదురు చూపుతో ఎవరును వివాహంలో ప్రవేశింపరు. రేడియో ఉపయోగించే మత సంబంధం కాని ప్రేమ పాటల్లో సయితం – "నిరంతరం" మరియు "ఎల్లప్పుడు" అనే పదాలు వినియోగింపబడతాయి. కాలేజీ వయస్సు జంటలతో వివాహపు ముందు కాలపు సలహాలనిస్తూ ఉంటాను. విడాకులను గూర్చి మేము మాట్లాడేటప్పుడు, వారు తమ తమ నోళ్లు తెరువక ముందే వారు ఏమి చెప్పబోతున్నారో నాకు తెలుసు. "మేము విడిపోవడంలో నమ్మము" అని ధైర్యంగా స్థిరపరుస్తారు. "విడాకులు మాకు యిష్టం లేదు" అని వివాహపు ఆరంభంలోనే వారు బాగా ఎరిగినవారై ఉంటే, అనేక వివాహాలు విడాకులతో ఎందుకు అంతమౌ తున్నాయి? కేవలం సమాచారం కంటె మిన్నయైనదేదో లోపించినట్టు తెలుస్తుంది.

తప్పుగా ఉన్న వివాహాల్లో లోపించిన విషయం సంఘమని నేను నమ్ముతున్నా. మొదటి స్థానంలో, ప్రజలు కలిసి జీవించే సమాజము అనుకూలమైన సమాన ఒత్తిడి యివ్వవలసి ఉంటుంది. ఏభై, అరవై సంవత్సరాలు జీవించుతున్న జంటలను చూడవచ్చిన ప్రతిసారి మనం కలిసియుండ ప్రోత్సహింపబడతాం. పోరాడుతున్న వివాహపు జీవితాలు కూడా మనలను ప్రోత్సహిస్తాయి, ఎందుకంటె వారి వివాహాలను బలపరచుకొనడానికి ప్రజలు కష్టపడి పనిచేయడానికి కృషిచేస్తున్నట్టు కన్పిస్తుంటాయి. వివాహ బంధం నిలుపుకొనడంలో సంఘం కూడా ప్రధాన పాత్ర వహిస్తుంది ఎందుకంటె మన కుటుంబాలు జీవించుతూ, పెంపారుతూ, నిలిచియుండడానికి గాను అది విశాలమైన కుటుంబాన్ని ప్రసాదిస్తుంది అమెరికా దేశపు క్రైస్తవులు వివాహాన్ని సమాచార కేంద్రంగా సంఘాన్ని చూస్తారేగాని, అంతకంటె ఎక్కువగా దాన్ని పట్టించుకోరు. ఆలాటి మనోభావన ఉపదేశానికి సెమినార్లు, వర్క్‌షాపుల కొరకు చూస్తూ, అక్కడ సమాచారాన్ని సేకరించి, సంఘంలో ఎవరితో సంబంధం లేకుండ దానిని అమలుపరచ జూస్తుంది. పెద్ద సమాజంలో మన వివాహాలు భాగంగా ఉండేలా చేయడం ఎక్కువగా బైబిలు విధానమైయుంటుంది.

పౌలు తీతుకు వ్రాస్తూ, కుటుంబ తర్ఫీదుకు సంఘము కేంద్రమై ఉండాలని, క్రైస్తవ

భార్యలుగా, తల్లులుగా యౌవన స్త్రీలు తమ పాత్రను ఎలా నిర్వహించవలెనో వృద్ధ స్త్రీలు వారికి ఉపదేశించాలని వర్ణించాడు (తీతు 2:1–5). సంఘం ఆ విధంగా పని చేసినప్పుడు, యౌవనస్థులైన లేక అనుభవంలేనివారు – అవసరమైన వయస్సు, అనుభవం, మరియు సపోర్టునొసంగే ఆధారాలను సమీపించగలవారై ఉంటారు. బాధ కలిగినప్పుడు, ఆ దుఃఖాన్ని పంచుకొంటూ, అవసరతలో ఉన్నవారికి సహాయపడే వీలుంటుంది. అశ్రద్ధ చూపడమో, తిట్టడమో సంభవించినప్పుడు, "కుటుంబ సభ్యులు" ముందుకు వచ్చి వారి ప్రవర్తనకు వ్యక్తులను బాధ్యులుగా ఎంచుతూ ఉంటారు, అలాగున ఆ జంట సమస్యలను పరిష్కరించుకునేలాగున సహాయపడతారు. "మా చీకటి గడియలో వారు మాతో కూడ నిలిచారు. మరియు పోరాటం గతించిపోయేవరకు వారు మాతో కూడ నడిచారు. వారు మా కుటుంబమైయున్నారు" అని సంఘాన్ని గూర్చి ఎవరైనా అంటే నేను ఎంతగానో ప్రోత్సహింపబడతాను!

ఆలాటి అత్యవసరమైన బాంధవ్యాలు సంఘంలో వర్ధిల్లినట్టయితే, అవసరతలో వారు పొందబోయే సపోర్టుతో తమ్మును తాము సంధి చేసికొనేలా చూచుకొనే బాధ్యత ఆ దంపతులు తీసికోవలసియుంటుంది. ఒక విషయమేమంటే, ఎవరి వివాహాన్ని వీరు సగౌరవంగా అభినందిస్తున్నారో అనుభవంగల ఆ వృద్ధ దంపతుల కొరకు వీరు వెదకాలి. ఆలాటి ఆదర్శమైన దంపతులను తమ యింద్లలో భోజనానికి ఆహ్వానిస్తూ వారితో సమయం గడుపుతూ ఉండాలి. ఆలాటి సమయాల్లో జ్ఞానయుక్తమైన సాధువైన సలహాలను, ప్రోత్సాహంతో కూడిన సపోర్టును లేక బలాన్ని వారు యిస్తూ ఉంటారు. నేను నా భార్య క్రొత్తగా పెండ్లి చేసికొన్నప్పుడు, మిసిసిపిలోని చిన్న పట్టణానికి మేము వెళ్లాం. నేను అక్కడ స్థానిక సంఘంలో ప్రసంగీకుడుగాను, నా భార్య ఆ పట్టణపు హాస్పత్రిలో పని చేసేది. మేము అక్కడికి వెళ్లినప్పుడు ఆ పట్టణంలో మాకు తెలిసిన వారెవ్వరూ లేరు. మా కంటె ముప్ఫై ఏండ్లు వయస్సు ఎక్కువగా ఉన్న దంపతులు మమ్మును ఆదరిస్తున్నట్టు త్వరలోనే కనుగొన్నాం. మా వివాహమైన తొలి రెండు సంవత్సరాలు లారీ మరియు విన్నీ ముర్రయ్ అనే అద్భుతమైన ఆ క్రైస్తవ దంపతులు మమ్మును పోషించారు, ప్రోత్సహించారు, సంఘ కార్యక్రమాలకు మాతో వచ్చారు. మా తొలి గృహము అద్భుతమైన అనుభవంగా చేసిన ఘనతను మేము యింకను వారికే యిస్తాం. సంఘం అందలి కుటుంబాలను ప్రోత్సహించాలని నేను తలంచినప్పుడు నేను వారిని తరచుగా తలంచుతూ ఉంటాను.

సమస్య అనేది ఎన్నడు రాకముందే దంపతులు క్రైస్తవ స్నేహితుల వలయాన్ని కట్టుకోవలసి ఉంటుంది. వివాహము సమస్యలో పడినప్పుడు, ప్రతి వివాహానికి అవసరమైన అన్యోన్య స్నేహ బంధాలను పెంచుకొనడం నిజంగానే అసాధ్యమౌతుంది. "దుర్దినములు రాకముందే – ఇప్పుడు వీటియందు నాకు సంతోషము లేదని నీవు చెప్పు సంవత్సరములు రాకముందే ... నీ బాల్యదినములందే నీ సృష్టికర్తను స్మరణకు తెచ్చుకొనుము" అని ప్రసంగి చెప్పాడు (ప్రసంగి 12:1, 2). అపాయం కొరకు సిద్ధపడడమనేది అది రాకముందే ఉండాలి. మరియు నీ వివాహానికి సపోర్టుగా ఉండే వలయాన్ని నిర్మించుకొనడానికి తగిన సమయం కష్టాలు ఆరంభించక ముందే.

## ముగింపు

ఇక్కడ నీవు ఆగి నీవు చేసిన ఒప్పందాలకు నీవు తిరిగి సమర్పించుకో. నీ జంట చేతిని లేక నీ పిల్లల చేతులనో – దేవుని యెదుట నిన్ను నీవు తిరిగి సమర్పించు కొనకముందు జీవితాంతంవరకు నమ్మకంగా నిలిచేలా – నీవు పట్టుకొనగోరవచ్చు.

---

సూచనలు

[1]This lesson is an example of a topical sermon that was preached in the middle of an expository series on the Gospel of John. The Samaritan Woman, with her five marriages, offers a wonderful lead-in to a topical sermon on the lifetime covenent of marriage. Consequently, I told the congregation that we would linger by the well for another week as we dealt with an issue that had surfaced in the story of The Woman at the Well. [2]Fred B. Craddock, *Overhearing the Gospel* (Nashville, Tenn.: Abingdon Press, 1978), 9.